


## కాంగ్రెస్‌పై బండి సంజయ్
# తప్పుడు ఆరోపణలు తగదు

మిగతా 7లో...

- సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు - బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
మంగళవారం 10-2-2026 పేజీలు : 09

# కరీంనగర్‌లో పార్కింగ్ సంక్షోభం







కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 09,ప్రజాజ్యోతి: కరీంనగర్ లో రోజురోజుకు పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా పార్కింగ్ సదుపాయాలు లేకపోవడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తీవ్ర రూపం దాల్చుతున్నాయి. ముఖ్యంగా నగరంలోని పలువురు ప్రైవేట్ ఆసుపత్రులు,డయాగ్నస్టిక్ సెంటర్లు,పెద్ద షాపింగ్ కాంప్లెక్స్‌ల వద్ద సెల్లార్ పార్కింగ్ సదుపాయం లేకపోవడం లేదా ఉన్న స్థలాలను ఇతర వ్యాపార అవసరాలకు వినియోగించడం కారణంగా వాహనాలు రోడ్లపైనే నిలిపివేయబడుతున్నాయి.దీంతో ప్రధాన రహదారులు,అంతర్గత వీధులు గంటల తరబడి ట్రాఫిక్ రద్దీతో నిండిపోతున్నాయి.

మిగతా 9లో...

- మాయమవుతున్న సెల్లార్ పార్కింగ్‌లు - దుకాణాలుగా మారుతున్న సెల్లార్‌లు - రోడ్లపైనే వాహనాలు నిలిపివేత
- ఆసుపత్రులు,షాపింగ్ కాంప్లెక్స్‌ల వద్ద ఇష్టా రాజ్యాంగా పార్కింగ్ - ట్రాఫిక్ జామ్‌లతో నగరవాసుల అవస్థలు - పార్కింగ్ లేని భవనాలపై చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

# వార్ వన్ సైడే..

4లో..

- 66 డివిజన్లలో 45 స్థానాలు బీజేపీవే
- కరీంనగర్ ప్రజల రక్షణ కవచం నేనే
- బీజేపీకి ఓటేయకపోతే ఐదేళ్లు నష్టమే
- కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 9( ప్రజాజ్యోతి):కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోరు పూర్తిగా ఏకపక్షంగా మారిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు.



# సుల్తానాబాద్ మున్సిపల్‌లో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



సుల్తానాబాద్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి): సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

మిగతా 5లో...

# మహిళా సంఘం భవనానికి భూమి పూజా

### ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జెకె టోనీ



**తంగళ్ళపల్లి ఫిబ్రవరి 09(ప్రజా జ్యోతి):**
తంగళ్ళపల్లి మండలం ఇంద్రనగర్ గ్రామపంచాయతీ భారత్ నగర్ లో ఈజీఎస్ నిధుల ద్వారా మహిళ సమైక్య భవనానికి 10 లక్షల రూపాయలు మంజూరు కాగా భవన నిర్మాణానికి సర్పంచ్ చిట్యాల దేవేంద్ర-వెంకన్న భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్,నాయకులు యూత్ కాంగ్రెస్ జిల్లాఉపాధ్యక్షుడుమునిగెలరాజు,భాను,నాగరాజు,గ్రామపంచాయతీ పాలకవర్గం బిక్షపతి,శిరీష,ఏపిఎం చంద్రయ్య,సీసీలు బాలరాజ్,మహిళ సమైక్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌కు రూ.50 కోట్ల అభివృద్ధి శోభ

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి) :**
సుల్తానాబాద్ మున్సిపాలిటీని మరో రూ.50 కోట్ల నిధులతో అద్భుత పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. మున్సిపల్ పరిధిలో చివరి రోజు ప్రచారంలో భాగంగా 15 వార్డుల కాంగ్రెస్ అభ్యర్థులతో కలిసి పూసాల ఆరెపల్లి నుంచి ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీని అన్ని వార్డుల మీదుగా నిర్వహించారు. అనంతరం తెలంగాణ చౌరస్తా అంబేద్కర్ కూడలి వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమన్వయంతో పెద్దపల్లి నియోజకవర్గానికి నీళ్లు పారినట్లు నిధులు తీసుకువచ్చి సుమారు రూ.1000 కోట్ల అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. గత తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ప్రయోజనం కలగలేదని విమర్శించారు.సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి ఇప్పటికే రూ.20 కోట్ల పనులు పూర్తి చేయగా, రూ.15 కోట్ల పనులు టెండర్ల దశలో ఉన్నాయని పేర్కొన్నారు. రూ.4 కోట్లతో నూతన బస్టాండ్ నిర్మాణం, రూ.4 కోట్లతో ఐబి భవనం పునర్నిర్మాణం చేపడతామని తెలిపారు. పెద్ద చెరువును రూ.8.50 కోట్లతో మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేసి, పట్టణంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి సాయంత్ర వేళల్లో ప్రజలు ఉల్లాసంగా గడిపేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.తెలంగాణ చౌరస్తా నుంచి గట్టేపల్లి క్రాసింగ్ వరకు రూ.7.50 కోట్లతో సెంట్రల్ లైటింగ్ పనులు కొనసాగుతున్నాయని, చిరు వ్యాపారుల కోసం రూ.65 లక్షలతో



నూతన షాపింగ్ షెటర్ల నిర్మాణం పూర్తి చేశామని వెల్లడించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద రూ.8 లక్షల స్వంత ఖర్చుతో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఐలాండ్ నిర్మాణం, మజీద్ చౌరస్తా నుంచి గట్టేపల్లి చౌరస్తా వరకు డబుల్ రోడ్డు, సెంటర్ లైటింగ్ పనులు చేపడతామని చెప్పారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని ఆధునికంగా అభివృద్ధి చేసి వర్షపు నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకుంటామని, ఉగాది తర్వాత శ్రీరాంపూర్ చౌరస్తాను వెలుగులతో అలంకరిస్తామని పేర్కొన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 15 వార్డుల కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశరావు, ఆయిల రమేష్, శ్రీగిరి శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించండి

### రెండు సంవత్సరాలు మాటలతో కాలం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి ):**
పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని రంగంపల్లి పదో వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి కేదం వెంకట వరలక్ష్మి కిషోర్‌కు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలుసుకుని కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం భారీ ర్యాలీతో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా మాటలకే పరిమితమై కాలం గడుపుతోందని విమర్శించారు. అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.రంగంపల్లి పదో వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి, శుద్ధి నీరు, డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం వంటి పనులను మరింత వేగవంతం చేయాలంటే బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ఆయన అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కేదం వెంకట వరలక్ష్మి కిషోర్ కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వార్డు ఇన్చార్జిలు కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండేపల్లి గ్రామంలో సర్పంచ్ గాధగోని సాగర్ ఆధ్వర్యంలో బోరు రిపేర్



**తంగళ్ళపల్లి ఫిబ్రవరి 09(ప్రజా జ్యోతి):**
మండేపల్లి గ్రామంలోని న్యూ ఎస్సీ కాలనీ అంగన్వాడి సెంటర్ దగ్గరలోని ప్రజలకు మంచినీటి సౌకర్యార్థం చేతి బోరు రిపేర్ చేయడం జరిగింది. వచ్చే వేసవి కాలంలో త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తుగా మంచినీటి సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాధగోని సాగర్,యాస మధు,కరోబార్ లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

# కరీంనగర్ కమిషనరేట్ లో 144 సెక్షన్ అమలు

### పోలీసు కమిషనర్ గౌస్ ఆలం

**కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 09,ప్రజాజ్యోతి:**రేపు జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్,పాత 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీసు కమిషనర్ గౌస్ ఆలం సోమవారం తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు చొప్పదండి, హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో ఫిబ్రవరి 10 ఉదయం 6 గంటల నుంచి 12వ తేదీ ఉదయం 6 గంటల వరకు అమల్లో ఉంటాయని.ఈ సమయంలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటంపై నిషేధం ఉంటుందన్నారు,చట్టబద్ధ సమావేశాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి కాగా, ఉత్తర్వుల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# అండర్ పాస్ బ్రిడ్జి కోసం కొత్తగట్టు గ్రామస్తులు ధర్నా

**శంకరపట్నం ,ఫిబ్రవరి 9( ప్రజా జ్యోతి ):**
శంకరపట్నం లోని కొత్తగట్టు గ్రామంలో అండర్ పాస్ బ్రిడ్జి కోసం గ్రామస్తులు ఎన్ హెచ్ 563 రహదారి పైన ఆందోళన చేపట్టారు. కొత్తగట్టు గొల్లపల్లి గ్రామం మీదుగా నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం జరుగుతుంది. రోడ్డు నిర్మాణం వల్ల గ్రామస్తులు రాకపోకలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులకు విన్నపించారు. రోడ్డు నిర్మాణం వల్ల మురికి నీరు నిలువ ఉండి దోమల బెడత పెరిగి అనారోగ్య సమస్యలు తలెత్తాయని ఆవేదన వ్యక్తం చేశారు.



# పోలింగ్ రోజున పబ్లిక్ హాలిడే

**ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**వేములవాడ, ఫిబ్రవరి, 9:** ప్రజాజ్యోతిః జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ



మున్సిపాలిటీల్లో ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ఆయా కేంద్రాల్లో ముందు రోజు (ఈ నెల 10 వ తేదీన మంగళ వారం) అలాగే పోలింగ్ రోజున (ఈ నెల 11 వ తేదీన బుధవారం) సెలవులు ప్రకటించినట్లు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. ఈ నెల 11వ తేదీన బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ నిర్వహించే కేంద్రాల్లో ముందు రోజు అలాగే పోలింగ్ రోజు సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని విద్యా సంస్థలు, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన కార్యాలయాలకు స్థానిక సెలవులు ఉంటాయని పేర్కొన్నారు. చట్ట ప్రకారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, కార్పొరేషన్లు, సంస్థల ఉద్యోగులు, సిబ్బంది ఓటు హక్కు వినియోగించు కునేందుకు పోలింగ్ రోజున ఈ నెల 11వ తేదీన సెలవు వర్తిస్తుందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.

## పోలీస్ ప్రెస్నోట్,సి,ఐ,వీరప్రసాద్

**వేములవాడ, ఫిబ్రవరి, 9: ప్రజాజ్యోతి.**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన మేరకు వేములవాడ మున్సిపాలిటీకి 2వ సాధారణ ఎన్నికలు తేదీ 11.02.2026 న ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటలవరకునిర్వహించబడనున్నాయి. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరగుటకు మరియు ప్రజా శాంతి భద్రతలు కాపాడుటకు, భారతీయ నాగరిక సురక్షా సంహిత (దీచీూా), 2023 సెక్షన్ 163 ప్రకారం వేములవాడ మున్సిపల్ పరిధిలో నిషేధాజ్ఞలు విధించబడినట్లుతెలియజేయడమైనది. ఈ నిషేధాజ్ఞలు 09.02.2026 సాయంత్రం 05.00 గంటల నుండి 11.02.2026 ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అమల్లో ఉంటాయి. **విధించిన నిషేధాలు:**ముందస్తు అనుమతి లేకుండా ఐదుగురు లేదా అంతకన్నా ఎక్కువమందిఒకచోటకూడరాదు. కర్రలు, కత్తులు, లాఠీలు, రాళ్లు, తుపాకులులేదాఏఇతరప్రమాదకర ఆయుధాలను మోసుకెళ్లడం నిషేధం. ముందస్తు లిఖితపూర్వక అనుమతి లేకుండా లౌడ్ స్పీకర్లు, మైకులు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ వినియోగించరాదు. ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు,ఊరేగింపులు,బహిరంగ సభలు నిర్వహించరాదు. ఓటర్లను భయపెట్టే విధంగా లేదా ప్రజా శాంతికి భంగంకలిగించేఏచర్యఅయినాకఠినంగానిషేధించబడింది. పోలింగ్ప్రాంతాలలోసినిమాటోగ్రాఫ్, టెలివిజన్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ సాధనాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదు. పోలింగ్ ముగిసే సమయానికి ముందు 48 గంటల నిశ్శబ్ద కాలంలో, సంగీత కచేరీలు, నాటకాలు లేదా ఇతర వినోద కార్యక్రమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయడం నిషేధం. పైనిషేధాజ్ఞలనుఉల్లంఘించినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రజలందరూ పోలీస్‌శాఖకుసహకరించి,ఎన్నికలనుప్రశాంతంగానిర్వహించేందుకుతోడ్పడాలని,వేములవాడపట్టణ,సిఐ. వీర ప్రసాద్,అందరుసహకరించాలని కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**ధర్మారం,ఫిబ్రవరి9(ప్రజాజ్యోతి న్యూస్):**

రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు కమ్మర్ ఖాన్ పేట గ్రామ సర్పంచ్ ఇరుగురాల మహేష్ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 23000/- విలువ గల చెక్కును లబ్ధిదారుడు పులిపాక బాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలి

**చొప్పదండి ఎన్నికల ప్రచారంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్**

**చొప్పదండి, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలని కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణకు శనిలా దాపురించాడని విమర్శించారు. చొప్పదండి పట్టణంలో మున్సిపల్ ఎన్నికల లో భాగంగా మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ తో కలిసి సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో 420 హామీలను ఇచ్చి ఒక్కటి కూడా నెరవేర్చకుండా రేవంత్ రెడ్డి ప్రజలకు చేస్తున్న మోసాన్ని ప్రజలు గ్రహించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన నడుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో ఆసరా పెన్షన్లు రెట్టింపు చేస్తానని, కళ్యాణ లక్ష్మి పథకం కింద 1 లక్ష 16 వేల తో పాటు తులం బంగారం ఇస్తానని, రైతు బంధు 15000 ఇస్తానని, రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని ప్రజలను నమ్మబలికి మోసపూరిత హామీలను ఇచ్చి ఓట్లు వేయించుకొని ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఫోన్ కాల్ తో ఇంటికి యూరియా వచ్చేదని, ఇప్పుడు యూరియా కోసం షాపుల ముందు చెప్పుల క్యూ లైన్ పెట్టి పోతే చెప్పులు పోయే పరిస్థితి వచ్చింది కానీ యూరియా మాత్రం దొరకకుండా ప్రజలు నానా రకాల ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే చొప్పదండిలో డిగ్రీ కళాశాల మంజూరు చేసి డిగ్రీ కాలేజ్ కు పక్కా భవనం నిర్మించామని, డిగ్రీ కళాశాల ప్రారంభమైన విద్యార్థులు రాక ఆ డిగ్రీ కళాశాల గంగాధర కు షిఫ్ట్ కావడం జరిగిందని ఇది తెలువక చొప్పదండికి డిగ్రీ కళాశాల నేనే మంజూరు చేశానని చొప్పదండిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న చొప్పదండిని మున్సిపల్ గా అప్గ్రేడ్ చేసి సెంటర్ లైటింగ్ పనులను,



ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను, వంద పడకల ఆసుపత్రి పనులను ప్రారంభించామని, రెండేళ్లు కావస్తున్న ఆ పనులను పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నిలబెట్టిన 14 మంది అభ్యర్థులను 14 వార్డులో గెలిపించి మున్సిపల్ గులాబీ జెండా ఎగరవేస్తే ప్రజల్లో అవిశ్వాసం వచ్చిందని భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చే అవకాశం ఉంటుందని ప్రజలకు సూచించారు. ఈ నెల 11న నిర్వహించే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు .కార్యక్రమంలో బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్ పార్టీ 14 వార్డుల అభ్యర్థులు, మాజీ జెడ్పీటీసీలు ఇప్పనపల్లి సాంబయ్య ,మాచర్ల సౌజన్య -వినయ్, సర్పంచులు బంధారపు అజయ్ కుమార్ గౌడ్ ,మాజీ సింగిల్ విండో చైర్మన్ మినుపాల తిరుపతిరావు ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బత్తిని సంపత్, నాయకులు నలుమాచు రామకృష్ణ, వెల్మ నాగిరెడ్డి, గాండ్ల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.


# ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ నెరవేరుస్తుంది

**-మున్సిపల్ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ఓటెయ్యాలి**

**-జమ్మికుంట రాయలసీమ కావొద్దు -మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

**జమ్మికుంట, ఫిబ్రవరి09( ప్రజాజ్యోతి ):**

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలకు అండగా ఉంటూ ముందుకు వెళ్తున్నామని ఇప్పుడు నేతన్నలకు కూడా అండగా ఉంటామని రాష్ట్ర ఐటీ శాఖ, శాసనసభవ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం రోజున జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్, జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి సిఎన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తొలిసారి ఎమ్మెల్యే అయినప్పటి నుండి ఈ ప్రాంతంతో మంచి సంబంధాలు ఉన్నాయని, గతంలో అనేక సమస్యల మీద ఇదే గాంధీ చౌరస్తాలో ధర్నాలు నిర్వహించామని, అందులో కొన్ని ఇప్పుడు సంక్షేమ పథకాలుగా పురుడుపోసుకొని ప్రజలకు అందిస్తున్నామని, పదేళ్ల పాటు అరాచక దోపిడీ పాలనను బీఆర్ఎస్ నాయకులు కొనసాగించారని, దానికి విరుద్ధంగా సంక్షేమ పాలనను రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నామని అన్నారు..హుజూరాబాద్ ప్రాంతం మరో రాయలసీమ కావొద్దని, సెంటిమెంట్ తో మరోసారి మోసపోవద్దని ప్రజలను కోరారు. ఎమ్మెల్యేగా గెలిచిన కౌశిక్ రెడ్డి టీవీలు, ఫోన్లో తప్ప ప్రజలకు అందుబాటులో ఉండడని అతని వల్ల ఏం ఉపయోగం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రణవ్ నాయకత్వంలో ఈ ప్రాంతానికి అధిక నిధులు కేటాయిస్తామని, తీసుకుంటానని, బాధ్యత తాను హుజురాబాద్లో బెదిరింపు రాజకీయాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. వ్యాపారస్థులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, ఆరుకాల వీరేశలింగం, సాయిని రవి, సారంగపాణి, పొనగంటి మల్లయ్య, పట్టణ,మండల అధ్యక్షులు,




మహిళా అధ్యక్షురాలు, 30 వార్డుల నుండి పోటీ చేసే అభ్యర్థులు, సీనియర్ నాయకులు, మైనారిటీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **చివరి రోజున కాంగ్రెస్ ప్రచార హోరు..**ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజున హుజూరాబాద్,జమ్మికుంట పట్టణాల్లో ప్రచారంలో హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు.. పట్టణాల్లోని వివిధ కాలనీల్లో తిరుగుతూ స్థానిక సమస్యలు ప్రజల నుంచి అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి పట్టణాల్లో వార్డుల్లో పనులు జరగాలి అంటే అది కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని తెలిపారు. పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ పార్టీ ఏం అభివృద్ధి చేయలేదని,గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు అదే తప్పు చేయొద్దని ఓటర్లకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధిలో ఎక్కువ నిధులు మంజూరు చేపిస్తామని,రెండు మున్సిపాలిటీల్లోని 60 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. మంచి మెజారిటీతో రెండు మున్సిపల్ పీఠాలపై కాంగ్రెస్ జెండా ఎగురవేసి,రాష్ట్రంలో ఉన్న అన్ని మున్సిపాలిటీ కంటే ఆదర్శవంతమైన మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో హుజూరాబాద్,జమ్మికుంట పట్టణ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# జమ్మికుంట మున్సిపాలిటీలో 17వ వార్డు నెంబర్‌వన్ తీర్చిదిద్దుతా

## 17వ వార్డులో బీజేపీ అభ్యర్థి కనుమల్ల గణపతి ప్రచార జోరు



**జమ్మికుంట, ఫిబ్రవరి09( ప్రజాజ్యోతి ):** మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జమ్మికుంట మున్సిపాలిటీలోని 17వ వార్డులో ఎన్నికల వాతావరణం హోరెత్తుతోంది. బీజేపీ అభ్యర్థి కనుమల్ల గణపతి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలతో నేరుగా మమేకమవుతున్నారు. ప్రజా సమస్యలపై పూర్తి అవగాహనతో ముందుకు సాగుతున్న గణపతికి వార్డు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. 17 వార్డు లో సీసీ రోడ్ల దుస్థితి, మురికి కాలువల సమస్య, పారిశుద్ధ్య లోపాలు వంటి మౌలిక వసతులపై ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గణపతి ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు. ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారాలు తీసుకొచ్చేందుకు స్పష్టమైన ప్రణాళికతో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల్లో గెలుపొందితే 17వ వార్డును జమ్మికుంట మున్సిపాలిటీలో నెంబర్ వన్ వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.ప్రచారంలో భాగంగా మహిళలు, యువత నుంచి ఆయనకు పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. ముఖ్యంగా మహిళలు చూపిస్తున్న ఆదరణ తనకు మరింత ఉత్సాహాన్ని ఇస్తోందని, వారి సహకారానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని గణపతి ధీమా వ్యక్తం చేశారు.

# అందరించండి- ఆశీర్వదించండి

## -26వ వార్డ్ బీజేపీ అభ్యర్థి అమర్ష లక్ష్మి రాజం-గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం





**వేములవాడ, ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలోని 26వ వార్డ్‌లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మామిండ్ల అమర్ష లక్ష్మి రాజం గెలుపే ధ్యేయంగా ప్రచారాన్ని ఉధృతం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి రోజు అయిన సోమవారం, వార్డు వ్యాప్తంగా ఇంటింటి ప్రచారం, గడపగడపకు వెళ్లి ఓటర్లను కలిసి మద్దతు కోరారు.కోవిడ్ కాలం నుంచే ప్రజల మధ్యే ఉంటూ బీజేపీ కార్యకర్తగా సేవలు అందించానని, అందరూ తన కుటుంబ సభ్యుల్లానేనని అమర్ష లక్ష్మి రాజం తెలిపారు. బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామన్న ఆదేశాలతో, కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆశీస్సులతో ప్రజల ముందుకు వచ్చానని చెప్పారు. తాను ఈ వార్డ్ ఇంటి బిడ్డనని, మున్సిపల్ కార్పొరేషన్‌కు పంపితే ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచి సేవ చేస్తానని హామీ ఇచ్చారు.వార్డ్ అభివృద్ధిపై హామీలుతాను గెలిస్తే 26వ వార్డ్ అభివృద్ధికి పలు హామీలు ఇచ్చారు.ఇల్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వ రుసుములు తప్ప అదనపు ఖర్చులు లేకుండా పర్మిషన్లు ఇప్పిస్తానని, వారానికి ఒకసారి మురుగు కాలువలు శుభ్రం చేయిస్తానని చెప్పారు. కుల సంఘ భవనాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ద్వారా నిధులు మంజూరు చేయిస్తానని, ప్రతి మూడు నెలలకు ఒకసారి వార్డ్ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహిస్తానని తెలిపారు.ఎన్నికల్లో ఏ పార్టీకి ఓటు వేసినా, గెలిచిన తర్వాత పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా అందరినీ కలుపుకొని పనిచేస్తానని అమర్ష లక్ష్మి రాజం స్పష్టం చేశారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఎంపీ బండి సంజయ్ స్వంత నిధులతో 20 వేల స్కూల్ సైకిళ్లు పంపిణీ చేయడం, 12,292 మంది పేద విద్యార్థులకు 10వ తరగతి పరీక్ష ఫీజులు చెల్లించడం బీజేపీ ద్వారానే సాధ్యమైందని పేర్కొన్నారు.ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, దేశాభివృద్ధి కోసం ప్రధాని నాయకత్వాన్ని బలపర్చాలని, బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అమర్ష లక్ష్మి రాజం ప్రజలను కోరారు.

# చొప్పదండి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మున్సిపల్ కు అత్యధిక నిధులు తీసుకువచ్చి అన్ని రకాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీ గా తీర్చిదిద్దుతానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. చొప్పదండి పట్టణంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. పట్టణంలో మినీ స్టేడియం నిర్మాణం ,కుడి చెరువు మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గుమ్లాపూర్ లో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి సభలో చొప్పదండి మున్సిపల్ అభివృద్ధికి కావలసిన పనుల వివరాల జాబితాను ముఖ్యమంత్రికి అందజేశానని, అన్ని రకాలుగా చొప్పదండిని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని పేర్కొన్నారు .11 వ తేదీన జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరికీ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# వార్ వన్ సైడే

## 66 డివిజన్లలో 45 స్థానాలు బీజేపీవే-కరీంనగర్ ప్రజల రక్షణ కవచం నేనే -బీజేపీకి ఓటేయకపోతే ఐదేళ్లు నష్టమే

### కేంద్ర మంత్రి బండి సంజయ్





**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 9( ప్రజాజ్యోతి):** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోరు పూర్తిగా ఏకపక్షంగా మారిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. మొత్తం 66 డివిజన్లకు గాను బీజేపీ 45 స్థానాలను కైవసం చేసుకోవడం తథ్యమని స్పష్టం చేశారు. మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే కరీంనగర్ ప్రజల రక్షణ కవచంగా నిలిచి భూకబ్జాలు, డ్రగ్స్ అమ్మకాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.మున్సిపల్ ఎన్నికల ప్రచార చివరి రోజున కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లి, చింతకుంట ప్రాంతాల్లో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. 2వ డివిజన్ అభ్యర్థి కొలగాని శ్రీనివాస్, 3వ డివిజన్ అభ్యర్థి సాధినేని లావణ్య, 14వ డివిజన్ అభ్యర్థి గుంజేటి శివకుమార్, 15వ డివిజన్ అభ్యర్థి సోమిరెడ్డి కరుణలను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశాల్లో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సీహెచ్ విఠల్‌తో పాటు స్థానిక నేతలు పాల్గొన్నారు.తీగలగుట్టపల్లి సభలో బండి సంజయ్ మాట్లాడుతూ, ఆర్వోబి పనులు ఆలస్యం కావడానికి కాంగ్రెస్ పార్టీనే మొదటి దోషి అని ఆరోపించారు. నాలుగేళ్ల కిందటే రూ.110 కోట్లను మంజూరు చేయించగా, రాష్ట్ర ప్రభుత్వం వాటా ఇవ్వకుండా ఆలస్యం చేసిందన్నారు. చివరకు కేంద్రం సేతుబంధు పథకం కింద రూ.154 కోట్లు మంజూరు చేయించడంతో పనులు మొదలయ్యాయని తెలిపారు. ఎన్నికల తర్వాత ఆర్వోబి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కరీంనగర్ రైల్వే స్టేషన్‌ను రూ.29 కోట్లతో ఆధునీకరించామని, తీగలగుట్టపల్లి నుంచి ఎస్ఆర్ఆర్ కాలేజీ వరకు రోడ్డును విస్తరించి కొత్త రహదారి వేశామని తెలిపారు. అమృత్ 2.0 కింద రూ.132 కోట్లతో తాగునీటి పైపులైన్ పనులు జరుగుతున్నాయని, స్మార్ట్ సిటీలో రోడ్లు, లైటింగ్ సదుపాయాలు బీజేపీ చొరవతోనే సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.చింతకుంట పరిధిలో అమృత్ నిధులతో రూ.32 కోట్ల పనులు జరుగుతున్నాయని, రాంనగర్ నుంచి చింతకుంట వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని చెప్పారు. పద్మానగర్ అభివృద్ధికి కేంద్ర నిధులే ప్రధాన కారణమని, బీజేపీ మేయర్ గెలిచిన వెంటనే పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.డ్రగ్స్ విక్రయాలతో పిల్లల జీవితాలను నాశనం చేస్తున్న దుర్మార్గులపై కఠిన చర్యలు తీసుకుంటామని బండి సంజయ్ హెచ్చరించారు. డ్రగ్స్ విక్రేతల సమాచారం పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భూకబ్జాలను పూర్తిగా అరికడతామని స్పష్టం చేశారు.కాంగ్రెస్ అభివృద్ధి కాదు, మత రాజకీయాలు చేస్తోందని, ఎంఐఎంతో లోపాయికారీ ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ గెలిస్తే మేయర్ పీఠం ఎంఐఎంకే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ అవినీతి, భూదందాలకు కేంద్రంగా మారిందని విమర్శించారు.ఈసారి వార్ వన్ సైడే. ప్రజలు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. పైసల సంచులు తీసుకొచ్చే పార్టీలను నమ్మవద్దు. మీ ఓటును అమ్ముకోకండి. బీజేపీకి ఓటు వేయకపోతే ఐదేళ్లు నరకయాతన తప్పదు" అని బండి సంజయ్ హెచ్చరించారు.కరీంనగర్ అభివృద్ధి కొనసాగాలంటే మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించాలని ప్రజలను కోరారు.

# చివరి రోజు ప్రచారాల హోరు



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):**
ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారం సోమవారం చివరి రోజుకు చేరుకోవడంతో సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో రాజకీయ ఉత్కంఠ నెలకొంది. మున్సిపాలిటీలోని 15 వార్డులకు చెందిన వివిధ రాజకీయ పార్టీల కౌన్సిలర్ అభ్యర్థులు భారీ ర్యాలీలు నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. 9వ వార్డు ఫార్వర్డ్ పార్టీ అభ్యర్థి గొట్టం మహేష్ పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి ప్రజలను కలుసుకుని తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఇదే విధంగా 15వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి చొప్పరి అంజలి అరుణ్‌కుమార్ భారీ ర్యాలీగా వెళ్లి ఓటర్లను కలిసి అభివృద్ధి హామీలతో ఓటును అభ్యర్థించారు. అలాగే 5వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పారుపల్లి జ్ఞానేశ్వరి గుణపతి తన అనుచరులతో కలిసి వార్డులో ర్యాలీ చేపట్టగా, అదే వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గరిగే శోభారాణి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ఓటర్ల మద్దతు కోరారు.
ప్రచారం చివరి రోజు కావడంతో పట్టణంలో రాజకీయ సందడి నెలకొంది. వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని తమ అభ్యర్థుల విజయానికి కృషి చేశారు. ఎన్నికల ప్రచారం ముగియడంతో అభ్యర్థులు ఇప్పుడు ఓటర్ల తీర్పుపై దృష్టి సారించారు.

## మేరా యువ భారత్ దక్షిణ కన్నడ క్యాంప్‌కు కరీంనగర్ యువకుడు ఎంపిక

**వీణవంక, ఫిబ్రవరి 10 ( ప్రజాజ్యోతి ):** భారత ప్రభుత్వ యువజన




వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మేరా యువ భారత్ -- మై భారత్ కార్యక్రమంలో భాగంగా కర్ణాటక రాష్ట్రం మంగుళూరులో ఈ నెల 12 నుంచి 16 వరకు నిర్వహించనున్న క్యాంప్‌కు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి యువకుడు ఎంపికయ్యాడు. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దూలం సురేష్ ఈ క్యాంప్‌కు ఎంపికై, జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువ అధికారి ఎం. వెంకట రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పలువురు యువత ఈ క్యాంప్‌కు ఎంపిక కాగా, కరీంనగర్ జిల్లా నుంచి సురేష్ ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. సురేష్ ఎంపిక పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యువజన సంఘం అధ్యక్షుడు కర్రే నాని, దూలం నరేష్, యూత్ సభ్యులు, పలువురు అధికారులు, నాయకులు సురేష్‌ను ఘనంగా అభినందించారు.

## గ్రామ సెక్రటరీ లు విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు

**డి ఎల్ పి ఓ దేవకి దేవి**

**కాల్వ శ్రీరాంపూర్ ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):**
గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామ సెక్రటరీలు .తమ విధులను నిర్లక్ష్యంగా



వ్యవహరిస్తే. చర్యలు తప్పవని డిఎల్పిఓ దేవకి దేవి అన్నారు .కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని .మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం రోజున. సెక్రెటరీ లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి. ఎంపిఓ మహమ్మద్ హరి పు. తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు

**ఓరుగంటి రమణరావు**

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):**
ప్రజాస్వామ్య దేశంలో ప్రతి రాజకీయ పార్టీకి ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉంటుందని, అలాంటి హక్కును అధికార పార్టీకి చెందిన కొంతమంది వ్యక్తులు అడ్డుకోవడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు ఓరుగంటి రమణరావు విమర్శించారు. గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కీలకంగా పనిచేసిందని, ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా సాగునీటి రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించిన రమణరావు,



సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని 15 వార్డులన్నింటిలోనూ బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో జూపల్లి సందీప్‌రావు, పారుపల్లి గుణపతి, పాల రామారావు, తాళ్లపల్లి మనోజ్ గౌడ్, అరుణ్ గౌడ్, కోడం అజయ్, బాబురావు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు బహూకరణ

**మంచి ఫలితాలు సాధించాలి న్యాయవాది ఆకారి రాజేశం**

**ధర్మారం, ఫిబ్రవరి9(ప్రజా జ్యోతి న్యూస్):**
మండలంలోని దొంగతుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు న్యాయవాది ఆకారి రాజేశం పరీక్షలకు అవసరమైన ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్యే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు విద్యకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత సమాజానిదేనని ఆయన అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో



పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక పెద్దలు పాల్గొని న్యాయవాది ఆకారి రాజేశంను అభినందించారు. విద్యార్థులు ఈ సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన వెంట నారా ప్రేమ్ సాగర్ ఉన్నారు.

# సుల్తానాబాద్ మున్సిపల్ లో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):**
సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మంచిర్యాల పర్యటనకు వెళ్తున్న సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అనంతరం విలేకరులతో




మాట్లాడారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నాయని, తెలంగాణ రాష్ట్రానికి కూడా కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తూ పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర పథకాలకు పేర్లు మార్చి వినియోగిస్తోందని విమర్శించారు. సొమ్ము ఒకరిది, సోకు ఒకరిది అన్న పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని, తెలంగాణను కూడా అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు కేంద్రం కృషి చేస్తోందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేంద్ర నిధులపైనే ఆధారపడి పాలన సాగించాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందని, ఫ్రీ బస్సు తప్ప మిగతా పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వానివేనని వ్యాఖ్యానించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సుల్తానాబాద్, పెద్దపల్లి, మంథని, గోదావరిఖని, మంచిర్యాల తదితర ప్రాంతాల్లో బీజేపీ బలంగా ఉన్నదని, ప్రజలు బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్ర నిధులతో మున్సిపాలిటీలను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల స్టార్ క్యాంపెయినర్ రాణి రుద్రమదేవి, స్థానిక బీజేపీ నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థులు మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలి

### గ్రేటర్ కరీంనగర్‌గా నగరాన్ని తీర్చిదిద్దుతాం- కాంగ్రెస్ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు





**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 9( ప్రజాజ్యోతి):**
కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారానికి చివరి రోజైన సోమవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు వినూత్న శైలిలో సుడిగాలి ప్రచారం నిర్వహించారు. బుల్లెట్ వాహనంపై నగరం మొత్తం తిరుగుతూ, కార్నర్ మీటింగులు, ఇంటింటా ప్రచారం చేస్తూ ప్రజలను ఆకట్టుకున్నారు.వివిధ డివిజన్లలో జరిగిన సమావేశాలకు మహిళలు, యువకులు సహా అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అనూహ్య స్పందన చూపారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ కరీంనగర్‌ను గ్రేటర్ కరీంనగర్‌గా తీర్చిదిద్దుతామని, మానేరు రివర్ ఫ్రంట్ పనులు పూర్తి చేసి, తీగల వంతెనకు మెరుగులు దిద్దుతామని తెలిపారు. హైదరాబాద్ తర్వాత రెండో నగరంగా కరీంనగర్‌ను అభివృద్ధి చేస్తామని, సీఎం, మంత్రుల సహకారంతో భారీ నిధులు సాధిస్తామని చెప్పారు.భూకబ్జాలు, అవినీతికి పాల్పడిన వారికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చిన ఆయన, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని పేర్కొన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# పారిశుధ్య పనులు పకడ్బందీగా చేయాలి

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్-మహా శివరాత్రి జాతర నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు, వేములవాడ మున్సిపల్, శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ అధికారులతో సమీక్ష

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఫిబ్రవరి -09 (ప్రజాజ్యోతి) :**
మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడలో పారిశుధ్య పనులు పకడ్బందీగా చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ ను పలు జోన్లుగా పారిశుధ్య పనుల నిర్వహణకు వేములవాడ మున్సిపల్, శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ అధికారులు.. జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులకు ఇంచార్జి బాధ్యతలు అప్పగించి.. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు.ఫిబ్రవరి 14 వ తేదీ నుంచి 16 వ తేదీ వరకు వేములవాడలో మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ పట్టణాన్ని 20 జోన్లుగా విభజించి ప్రతి జోనుకు ఒక పంచాయతీ కార్యదర్శిని ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించి.. వారికి సిబ్బంది, శానిటేషన్ పరికరాలు ఇస్తామని తెలిపారు.



వీరు అందరూ ఈ నెల 13 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు వేములవాడలో సేవలు అందించాలని సూచించారు. పార్కింగ్, ఇతర ప్రాంతాల్లో చెత్తాచెదారం నిలువ ఉండకుండా చూడాలని ఆదేశించారు. జాతర ప్రదేశాల్లో స్వచ్ఛంగా.. పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. పారిశుధ్య పనులు చాలా కీలకమని, అందరూ సమన్వయం చేసుకోవాలని పిలుపు ఇచ్చారు.కార్యక్రమంలో డీఆర్డీఓ గీత, డీపీఓ షరీఫుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### ఆలయ అభివృద్ధికి కృషి, అధ్యక్షులు బిసగోని సత్యం గౌడ్



**ఎండపల్లి,ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి) :**
మండలంలోని గుల్లకోటలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ నూతన కమిటీని గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఆలయ కమిటీ అధ్యక్షులుగా బిసగోని సత్యం గౌడ్,ఉపాధ్యక్షులు జెల్లెల కనకయ్య,కోశాధికారిగా గోనె సంతోష గౌడ్,ప్రధాన కార్యదర్శి కాంపల్లి సంపత్,ప్రచార కార్యదర్శిగా ద్వావ రాజ్ పాల్, ప్రచురణ కర్త చుంచు భూమయ్య,అలాగే అన్ని వర్గాల ప్రజల్ని భాగస్వామి చేయడం జరిగిందని తెలిపారు,ఈ సందర్భంగా ఆలయ కమిటీ నూతన అధ్యక్షులు బిసగోని సత్యం గౌడ్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్, ప్రోత్సాహంతో ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు,కమిటీ సభ్యుల సహకారంతో ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు, అనంతరం నూతన ఆలయ కమిటీ అధ్యక్ష,సభ్యులకు గ్రామ సర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అరిగేలా జయవ్వ రవి,వార్డు సభ్యులు పాలకుర్తి తిరుపతి, చెన్నెళ్ళ వేణు,మడ్డి సౌజన్య మహేష్,బిసగోని అంజలి తిరుపతి,గౌరు చంద్రమౌళి జైనపురం తిరుపతి ఓరగంటి లావణ్య నగేష్ జక్కుల మల్లేశ్వరి స్వామి,మాజీ సర్పంచ్ పొన్నం స్వరూప తిరుపతి గౌడ్,మాజీ ఉపసర్పంచ్ బిసగోని శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు భూసారపు భూమయ్య గౌడ్,గోనె తిరుపతి,గోనె సురేష్,గ్రామ ప్రజలు ,పాల్గొన్నారు.

# ఇసుక తవ్వకాలకు అడ్డుకున్న రైతులు



**చిగురుమామిడి ఫిబ్రవరి 09 ( ప్రజా జ్యోతి ):**
కడెం మిడ్ మానేరు తిమ్మాపూర్ డ్యామ్, నీటి స్టోరేజ్ నుండి పూడికతీత అని చెప్పి ఇసుకను తీసుకోడానికి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం,,రామంచ శివారికి వచ్చి ఇరిగేషన్ శాఖ వారు ఇసుకను కొత్తపెల్లి శివారు దాటి , రామంచ శివారులో వారూ ఇసుక తోడుక పోవడానికి మూడు రోజుల నుండి జేసీబీ లతో ఇసుక తీసుకపోవడానికి దారిని చేసుకుంటూ, రామంచ వాగు ఇసుకను అక్రమంగా తీసుకుపోవడానికి ప్రయత్నం చేయగా, ఈ రోజు రామంచ గ్రామ సర్పంచ్ ప్రజలు అక్కడికి చేరుకొని ఇరిగేషన్ అధికారులు ముందు నిరసన తెలిపారు .బోర్లు బావులు భూగర్భ జలాల అడుగంట్టుతాయనీ, దాదాపు 400 నుండి 500 ఎకరాల పంట పొలాలు ఎండిపోతాయి ఇది ఆపకపోతే ఎంత దూరమైన వెళ్ళడానికి వెనుకడమని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి చిగురుమామిడి ఎమ్మార్వో రమేష్ అక్కడికి చేరుకొని ఇరిగేషన్ అధికారులకు సమస్య పూర్తి అయ్యేవరకు పనులు నిలిపి వెయ్యాలని ఇరిగేషన్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, మండల అధ్యక్షుడు దొబ్బల బాబు, ఒంటెల కిషన్ రెడ్డి సర్పంచ్ రైతులు ,గ్రామస్తులు ,యువకులు, తదితరులు ,పాల్గొన్నారు.

# పెద్ద రాతుపల్లి మధునం పోషవ్వకు మొక్కులు చెల్లించిన

### రాష్ట్ర ఐడి శాఖ. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి. దుద్దిల్ల శ్రీధర్ బాబు

**కాల్వ శ్రీరాంపూర్ ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):**కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్దరాతపల్లి గ్రామ శివారులో గల .మదనం పోచమ్మ దేవాలయంలో రాష్ట్ర ఐడి శాఖ. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి. మంథని .శాసనసభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు. సోమవారం రోజున ప్రత్యేక పూజలు .చేపట్టారు సమ్మక్క సారలమ్మ దేవతల. స్థలాలను ఆయన పరిశీలించారు. మానేరు నదిపై చెక్ డాం నిర్మించాలని. గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా .సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లను ఉన్నట్లు.ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులు. ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో .సర్పంచ్ రావిశెట్టి సారయ్య.మాజీ సర్పంచులు .ఓరుగంటి కొమురయ్య .శ్రీపతి మొగులయ్య గౌడ్. రావిశెట్టి సారయ్య .తదితరులు ఉన్నారు.



# కెనాల్ ప్రమాదంలో మృతి చెందిన మహేష్ కుటుంబానికి రూ.31 వేల ఆర్థిక సాయం

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):**
సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్--కొదురుపాక గ్రామాల మధ్య జరుగుతున్న సమ్మక్క--సారలమ్మ ఉత్సవాలకు వెల్లిన ప్రయాణికులను గమ్యానికి చేర్చే క్రమంలో అదుపుతప్పిన ఆటో ఎస్సారెస్పీ కెనాల్‌లో బోల్తాపడిన ఘటనలో అక్కడికక్కడే మృతి చెందిన ఎస్. మహేష్ కుటుంబానికి అతని పాఠశాల స్నేహితులు ఆర్థిక సహాయం అందజేశారు.2009--10 సంవత్సరంలో నారాయణపూర్ ప్రభుత్వ పాఠశాలలో కలిసి చదివిన స్నేహితులు కలిసి మహేష్ కుటుంబాన్ని పరామర్శించి రూ.31,000 నగదును కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా వారు మహేష్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, కుటుంబానికి తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు.గ్రామస్థులు కూడా ఈ ఘటనపై సంతాపం వ్యక్తం చేసి, బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందించాలని కోరారు.

## 'ప్రజాజ్యోతి' కథనానికి స్పందన

**-ప్రమాదకర విద్యుత్ తీగ తొలగింపు**








**కొడిమ్యాల,ఫిబ్రవరి 09,(ప్రజాజ్యోతి):** మండలం నాచుపల్లి గ్రామంలోని నవాబుపేట కాలనీలో ' ప్రమాదకరంగా విద్యుత్ తీగ..పట్టించుకోని విద్యుత్ అధికారులు ' అనే కథనం సోమవారం 'ప్రజాజ్యోతి దినపత్రిక 'లో ప్రచురం కాగా విద్యుత్ అధికారులు స్పందించారు.ప్రమాదకరంగా ఉన్న తీగను తొలగించడంజరిగింది.ఈసందర్భంగాప్రజాజ్యోతి దినపత్రికకు,విద్యుత్ అధికారులకు కాలనీ ప్రజలు,రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య



**మేడిపల్లి ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):** మండలంలోని తొంబర్రావుపేట గ్రామంలో సంగ రాజు ఎ/శీ చిన్న భీమయ్య, 52 ఎతీ, యాదవ కులస్తురాలు గత ఏడు నెలల నుంచి గొంతు క్యాన్సర్ తో బాధపడుతూ, జీవితంపై విరక్తి చెంది, సోమవారం ఉదయం అదే గ్రామానికి చెందిన చిన్న రాజం వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుందని మృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై ఏం శ్రీధర్ రెడ్డి కేసు నమోదు చేశారు. మృతురాలికి కొడుకు రమేష్, కూతురు ధరణి సంతానం.

## నేడు ఆలయ హుండీ లెక్కింపు



**బీర్ పూర్, ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి):**బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి జాతర సందర్భంగా భక్తులు సమర్పించుకున్న కానుకలను హుండీ ఆదాయం నేడు లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. నేడు ఫిబ్రవరి 10, మంగళవారం ఉదయం 10 గంటలకు ఆలయ ప్రాంగణంలో అధికారుల పర్యవేక్షణలో ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, యూత్ సభ్యులు, అధికారులు అందరూ హాజరు కావాలని ఆయన కోరారు.ద

## దొంగలమర్రి స్టేజి వద్ద హైమాస్ లైట్లు పునఃప్రారంభం

**కొడిమ్యాల,ఫిబ్రవరి 09,(ప్రజాజ్యోతి):** మండలం నాచుపల్లి గ్రామ శివారులోని దొంగలమర్రి స్టేజి వద్ద నాలుగు సంవత్సరాలుగా పాడై ఉన్న హైమాస్ లైట్లను సర్పంచ్ బొడ్డెల్లి నాగమణి సోమవారం నూతన లైట్లను ఏర్పాటు చేయించి ప్రారంభించారు.ఈ మార్గం గుండా జేఎన్టీయూ విద్యార్థులు,కొండగట్టు గుట్టపైకి నిత్యం వాహనాలు వెళ్లే నేపథ్యంలో ప్రజల సౌకర్యం,భద్రత దృష్ట్యా




లైట్లను ప్రారంభించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రయాణికులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్‌పై బండి సంజయ్ తప్పుడు ఆరోపణలు తగదు

**-సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు**

**- తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**




**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 9( ప్రజాజ్యోతి):** కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌పై తప్పుడు ఆరోపణలు చేయడం సరి కాదని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఖండించారు. సోమవారం కరీంనగర్ డీసీసీ కార్యాలయం ఇందిరా భవన్ లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, మాజీ ఎమ్మెల్యేలు ఆరేపల్లి మోహన్, కోడూరి సత్యనారాయణ, పడాల రాహుల్, ఆర్టీఏ మెంబర్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ , అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఇతర ముఖ్య నేతలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు ఉమ్మడి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలోకాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ప్రజాపాలనప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలుఅభివృద్ధి కార్యక్రమాలకు ఆశీర్వదించాలన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి దివంగత నేత సత్యనారాయణ రావు దీనిని కార్పొరేషన్ గా చేశారన్నారు.. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటున్నామన్నారు. కరీంనగర్ లో ఏ అభివృద్ధి జరిగిన అది కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే జరిగిందన్నారు. ఇటీవల బీఆర్ఎస్ 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న మానేరు రివర్ ఫ్రంట్ ,కుంగిపోయిన తీగల వంతెన ,స్మార్ట్ సిటీ మెయిన్ రోడ్లకే పరిమితం అవడం..కేంద్ర నిధులు అయిన అవినీతి జరిగింది అని చెప్పిన చర్యలు తీసుకోవడం లో కేంద్ర మంత్రి విఫలమయ్యారన్నారు. అవినీతిమయం అయిందన్న మేయర్ నే పార్టీలో చేర్చుకున్నారన్నారు. కరీంనగర్ నియోజవర్గం శాసన సభ్యుడి గా ఉన్న నాడు మంత్రి గా ఉండి కూడా ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూం ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు చొప్పున ఇస్తూ పేద ప్రజలకు గూడు కల్పించిందన్నారు. చెప్పులు అరిగేలా తిరిగిన ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని, మేం అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ లో మాత్రమే తినడానికి యోగ్యంగా ఉండే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కరీంనగర్ లో శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కూడా గత ప్రభుత్వం నియమించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే లా కాలేజీ తెచ్చి ఎల్ ఎల్‌బి, ఎల్ ఎల్ ఎం కోర్సులు తెచ్చామన్నారు. మెడికల్ కాలేజీ కరీంనగర్ కి ఇవ్వకుండా సిద్దిపేట కి తీసుకెళ్లే పోరాటాలు చేశామన్నారు. చివర లో మెడికల్ కాలేజీ ఇచ్చిన నిధులు ఇవ్వలేదన్నారు. మేం మెడికల్ కాలేజీ కి నిధులు కేటాయించి వేగంగా నిర్మిస్తున్నామన్నారు. ఎక్కడ అవినీతి కి ఆస్కారం లేకుండా కరీంనగర్ మేయర్ పాలన ఉంటుందన్నారు. అభివృధి ప్రధాన రోడ్లకు పరిమితంగా కాకుండా వికేంద్రీకరణ చేసి అన్ని గల్లీలో అభివృద్ధి చేస్తామన్నారు. కరీంనగర్ లో కూడా ప్రతి డివిజన్ వారిగా ఆఫీస్ లు పెట్టి పరిపాలన వికేంద్రీకరణ చేస్తామని, ఎక్కడ అవినీతి లేకుండా ఏఐ (ఋా×) ఉపయోగించి సేవలు అందిస్తామన్నారు. మున్సిపల్‌లో అవినీతి లేకుండా పనులు చేస్తామన్నారు. భవిషత్‌లో తాగు నీటి సమస్య లేకుండా ,రోడ్లు ,డ్రైనేజీ , పార్క్ లు ,విద్యుత్ సమగ్ర ప్రణాళిక ద్వారా ముందుకు పోతామన్నారు. నగరం పెరుగుతుందని, ఉపాధి అవకాశాలు పెరగడానికి ప్రత్యేక ప్రణాళిక ద్వారా స్కీమ్స్ తీసుకోస్తామని, ఇన్క్లూజివ్ గ్రోత్ ద్వారా అభివృధి చేస్తామన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు జోడెద్దుల్లా పని చేస్తామన్నారు. మేం ఎంఐఎం తో కుమ్మక్కయ్యమని మాట్లాడుతున్నారన్నారు. అర్థరహితమైన ఆరోపణలు మంచిది కాదన్నారు. కాంగ్రెస్ 66 స్థానాల్లో పోటీ చేస్తుందన్నారు. బీఆర్ ఎస్, బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారన్నారు.. అభ్యర్థుల ఎంపిక లో మీరు అలయ్ బలాయి తీసుకొని ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు.. జిల్లా కేంద్రం లో మా ముగ్గురు మంత్రులమ బాధ్యతగా అందుకే కలిసి పని చేస్తున్నామన్నారు. జిల్లా అభివృధి మాదే బాధ్యత అని అన్నారు. వేములవాడ కి 100 కోట్లు ఇస్తామన్నారని అన్నారు..ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. మేం నిధులు కేటాయించి వేములవాడ అభివృద్ధి చేస్తున్నామన్నారు.. కొండగట్టు కి నిధులు కేటాయిస్తామని చెప్పారు.. చేశారా.., కరీంనగర్ తీగల వంతెన అవినీతి జరిగిందని,ఆ బ్రిడ్జి పై నడిచే పరిస్థితి లేదన్నారు. ఒక్కో జంక్షన్ కి కోట్ల రూపాయలు ఖర్చు అవినీతి చేశారన్నారు.. కరీంనగర్ అవినీతికి అడ్డగా మారిందని..దానిని కాపాడాలన్నారు. ఒక జెండా పెట్టడానికి మూడు దఫాలుగా కోట్లు ఖర్చు చేశారన్నారు.. మేయర్ అభ్యర్థి కోట్లు ఖర్చు పెడుతున్నాడన్నారు. భూములు కబ్జా పెట్టారని, మేం వచ్చిన తర్వాత దానిని కంట్రోల్ చేశామన్నారు. కరీంనగర్ మున్సిపల్ ఎన్నికలు అవినీతి కి నిజాయితీ పారదర్శక పాలన కి పోటీ..కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. జిల్లా కేంద్రాన్ని ముక్కలు చేసి కళావిహీనం చేసి రాజకీయ అస్థిరత్వం చేశారన్నారు.. మతం పేరు మీద రాజకీయం చేస్తూ అభివృద్ధికి ఆమడ దూరం చేశారన్నారు.. మేం తెచ్చిన శాతవాహన యూనివర్సిటీ,రైలు , పాస్ పోర్టు కేంద్రం , మాత శిశు హాస్పిటల్ , కేంద్రీయ విద్యాలయాలు ,మోడల్ స్కూల్ ఇవి మేము తెచ్చినవే.. మీరు కరీంనగర్ కి ఏం తెచ్చారు చెప్పాలన్నారు. మేం మున్సిపల్ కార్పొరేషన్ చేయడం వల్లే కరీంనగర్ స్మార్ట్ సిటీ వచ్చిందన్నారు. మేం నీతివంతమైన పాలన అందిస్తామని మాకు అవకాశాలు ఇవ్వండి ముఖ్యమంత్రి పక్షాన ,పార్టీ అధ్యక్షుడు పక్షాన ముగ్గురు మంత్రుల పక్షాన విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ లో అవినీతి జరిగిందని మీరే చెప్పారు..ఆ మేయర్ మీ పార్టీలో చేరగానే ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. రాష్ట్ర అభివృధి కోసం మేము చాలాసార్లు ప్రధాని ,కేంద్ర మంత్రులను కలిశామని, అయిన బడ్జెట్ లో తెలంగాణ కు కేటాయించింది సున్నా అని తెలిపారు. సరిహద్దుల మార్పులు చేర్పులు అన్నప్పుడే హుస్నాబాద్ ను కరీంనగర్ లో కలుపుతామని చెప్పామని.. సిద్దిపేట లో బలవంతంగా కలిపారన్నారు.. గంగుల కమలాకర్ ఏం చేశారో ... మేము ఏం చేశారో ప్రజలకు తెలుసునని అన్నారు.. మంత్రిగా రెండు సంవత్సరాలుగా దూరమైన ఈ శాసన సభ్యులు కరీంనగర్ ను ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. మీరు చేసిన అవినీతి ఉందని, భూకబ్జాలు ఉన్నాయని అవినీతి పరులను అరెస్ట్ చేసి జైల్లో పెట్టామన్నారు. కరీంనగర్ కి ఏ అభివృధి చేసిన అది కాంగ్రెస్ ప్రభుత్వందన్నారు. కరీంనగర్ కి నిధులు నిరంతర ప్రక్రియ.. గంగుల కమలాకర్ మేం రోడ్లు వేసామని చెప్తున్న ఆ బిల్లులు కట్టడానికి పైసలు సరిపోతున్నాయన్నారు. రెండు పార్టీలు అధికారంలో ఉన్నపుడు అవినీతి జరిగాయన్నారు. కబ్జాల,అవినీతి పై విచారణ జరుగుతుందన్నారు. మా ముగ్గురు మంత్రులం విచారణ పై సమీక్షిస్తామన్నారు. కరీంనగర్ గెస్ట్ హౌస్ కి సంబంధించి ఇప్పటికి ఆ పైసలు కోసం తిరుగుతున్నారన్నారు.. అనుమతి లేకుండా టెండర్ లేకుండా నిర్మిస్తే ఇలాంటి ఇబ్బందులు వస్తాయన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో 10 ఏళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, మాజీ ఎమ్మెల్యేలు ఆరేపల్లి మోహన్, కోడూరి సత్యనారాయణ, పడాల రాహుల్, ఆర్టీఏ మెంబర్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ , అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులతో పాటు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

**- ఓటు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం- అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు :డీఎస్పీ రాములు**



**మెట్‌పల్లి, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):**
పట్టణాలలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి స్థాయిలో సహకరించాలని మెట్‌పల్లి డీఎస్పీ రాములు విజ్ఞప్తి చేశారు.డీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంసోమవారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రచార గడువు ముగిసిన నేపథ్యంలో, ఈ నెల 11న జరగనున్న ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలని సూచించారు.ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలిఅభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నియమావళిని విధిగా పాటించాలని, పోలింగ్ కేంద్రాల సమీపంలో ఓట్ల కోసం గొడవలకు ఆస్కారం ఇవ్వకూడదని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనదని పేర్కొన్న డీఎస్పీ, ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు.ఎన్నికల సమయంలో గొడవలకు లేదా శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పాత నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించామని, వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పర్యవేక్షణ కొనసాగుతున్నట్లు తెలిపారు.నాన్ లోకల్ నాయకులు పట్టణాలు విడిచిపెట్టాలి.ఎన్నికల ప్రచారం నిమిత్తం వచ్చిన నాన్ లోకల్ నాయకులు పట్టణాలను విడిచి వెళ్లాలని సూచించారు. ఈ మేరకు అర్ధరాత్రి వరకు లాడ్జిల్లో తనిఖీలు నిర్వహిస్తామని వెల్లడించారు.సీసీ కెమెరాల నిఘాలో ఎన్నికలుకోరుట్ల, మెట్‌పల్లి పట్టణాలు పూర్తిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రతి కదలికను పరిశీలిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో డీఎస్పీ వెంట సీఐ అనిల్ కుమార్, మెట్‌పల్లి ఎస్సై కిరణ్, కోరుట్ల ఎస్ఐ చిరంజీవి తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలి

**సిఐటియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్**




**చొప్పదండి, ఫిబ్రవరి 9 ( ప్రజా జ్యోతి):**
కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలని కరీంనగర్ జిల్లా సిఐటియు అధ్యక్షుడు యు. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. చొప్పదండి మండల కేంద్రంలో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోని బిజెపి ప్రభుత్వం అమెరికా ట్రంప్ తో చేసుకున్న వాణిజ్య ఒప్పందం దేశ ప్రజలకు, కార్మిక వర్గానికి నష్టపరిచే విధంగా ఉన్నదన్నారు. వాణిజ్య సరుకులను విదేశాలకు సరఫరా చేయడానికి పన్నులు విధిస్తూ విదేశాల సరుకులు మన దేశానికి దిగుమతి చేసుకోవడానికి పన్నులు లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకోవచ్చు అన్న నిర్ణయాన్ని ఒప్పందాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని పేర్కొన్నారు.

లేకపోతే మూడు వర్గ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు జరుగుతాయని హెచ్చరించారు. కార్మిక వర్గానికి నష్టపరిచే నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని ఈనెల 12వ తేదీన నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. గత 11 సం.రాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలారాయడమే కాక, రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసిందన్నారు. 11 సం.రాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు రూ.16 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చిందన్నారు. అత్యంత ప్రమాదకరమైన 4 లేబర్ కోడ్లను అమలు, విద్యుత్ సవరణ చట్టం, విత్తన బిల్లు, విబి జి రామ్ జి చట్టం, బీమా రంగంలోనికి 100శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి, అణు రంగంలోనికి ప్రవేట్ కంపెనీలకు అనుమతినిస్తూ అణు చట్టం చేసిందన్నారు. వీటికి వ్యతిరేకంగా, 29 చట్టాల స్థానంలో తెచ్చిన ఈ 4 కోడులను ఉపసంహరించుకునే వరకు ఉద్యమం కొనసాగిద్దాం అన్నారు. కార్పొరేట్ సంస్థలు తమ స్వలాభం కొరకే తప్ప కార్మికుల జీవన ప్రమాణాలు పెంచడం, సామాజిక న్యాయం పాటించడం, (రిజర్వేషన్లు) సామాజిక బాధ్యత నిర్వర్తించడం, పన్నులు సక్రమంగా చెల్లించడం లాంటి పనులు చేయకుండా అక్రమ మార్గాల ద్వారా బిలియనీర్లుగా మారుతున్నారని, 162 కుటుంబాలు 25 శాతం దేశ సంపదను కల్గి ఉన్నారని అన్నారు. దేశ వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా దెబ్బతీసే పద్ధతిలో అమెరికాతో , యూరోపియన్ యూనియన్ తో ఒప్పందం చేసుకుందని విమర్శించారు. దేశ స్వతంత్ర ఉద్యమంలో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ ప్రజలు పోరాడితే దేశభక్తి ముసుగులో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమెరికన్ సామ్రాజ్యవాదులకు సాగిల పడుతుందన్నారు. ఇది దేశంలోని కోట్లాదిమంది కార్మికులకు, రైతులకు తీవ్రంగా నష్టం చేసే చర్యలు అన్నారు. సార్వత్రిక సమ్మె సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ సభ నిర్వహించనున్నామని తెలిపారు. ఇప్పటికే యూనియన్ల జనరల్ బాడీలు, బుక్లెట్ లు, కరపత్రాల పంపిణీ, సమ్మె నోటీసులు ఇవ్వడం వంటి సన్నాహకాలు పూర్తి చేశామన్నారు. కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకునేంత వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

# రౌడీషీటర్లకు పోలీసుల హెచ్చరిక




**మెట్ పల్లి, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):**
మెట్ పల్లి పట్టణంలో ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లను సోమవారం మెట్ పల్లి పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. తదనంతరం సీఐ అనిల్ కుమార్, మెట్ పల్లి ఎస్ఐ కిరణ్ కుమార్, ఇబ్రహీంపట్నం ఎస్ఐ నవీన్ సమక్షంలో రౌడీషీటర్లకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి అవాంఛనీయ కార్యకలాపాల్లో పాల్గొనరాదని, శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు చేయకూడదని వారికి సూచించారు. పోలీస్ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్





**మెట్‌పల్లి, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):**
మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను మున్సిపల్ ఎన్నికల స్పెషల్ ఆఫీసర్, ఆర్డీవో ఎన్. శ్రీనివాస్ ఎస్సారెస్పీ క్యాంపు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల సామగ్రి పంపిణీ విధానం, భద్రతా చర్యలు, సిబ్బంది సమన్వయం తదితర అంశాలను ఆయన సమీక్షించి, ఎలాంటి అవాంతరాలు లేకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నీతా , మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ , ఆర్వోలు మీర్జా అజ్మతుల్లా బేగ్, ముజీబ్, రాజశేఖర్ తదితర అధికారులు పాల్గొన్నారు.మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

# హెచ్‌సీఏ అండర్--19 వన్‌డేకు తక్షిల్

**కొడిమ్యాల,ఫిబ్రవరి 09,(ప్రజాజ్యోతి):**
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్–19 అంతర్ జిల్లాల వన్‌డే క్రికెట్ టోర్నమెంట్‌కు కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి ఎర్రోజు తక్షిల్ ఎంపికయ్యాడు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న తక్షిల్, వరంగల్‌లో ఆదిలాబాద్ జట్టుపై 186 పరుగులు చేసి నాటౌట్‌గా నిలవడంతో పాటు 4 వికెట్లు తీసి జట్టుకు విజయం అందించాడు.కళాశాల ప్రిన్సిపాల్ కె. వేణు,స్పోర్ట్స్ ఇంచార్జ్ భాస్కర్, అధ్యాపకులు అభినందించారు.





# కరీంనగర్‌లో పార్కింగ్ సంక్షోభం

**-మాయమవుతున్న సెల్లార్ పార్కింగ్‌లు -దుకాణాలుగా మారుతున్న సెల్లార్ లు**

**-రోడ్లపైనే వాహనాలు నిలిపివేత-ఆసుపత్రులు,షాపింగ్ కాంప్లెక్స్‌ల వద్ద ఇష్టా రాజ్యాంగా పార్కింగ్**

**-ట్రాఫిక్ జామ్‌లతో నగరవాసుల అవస్థలు-పార్కింగ్ లేని భవనాలపై చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్**







**కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 09,ప్రజాజ్యోతి:** కరీంనగర్ లో రోజురోజుకు పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా పార్కింగ్ సదుపాయాలు లేకపోవడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తీవ్ర రూపం దాల్చుతున్నాయి. ముఖ్యంగా నగరంలోని పలువురు ప్రైవేట్ ఆసుపత్రులు,డయాగ్నస్టిక్ సెంటర్లు,పెద్ద షాపింగ్ కాంప్లెక్స్‌ల వద్ద సెల్లార్ పార్కింగ్ సదుపాయం లేకపోవడం లేదా ఉన్న స్థలాలను ఇతర వ్యాపార అవసరాలకు వినియోగించడం కారణంగా వాహనాలు రోడ్లపైనే నిలిపివేయబడుతున్నాయి.దీంతో ప్రధాన రహదారులు,అంతర్గత వీధులు గంటల తరబడి ట్రాఫిక్ రద్దీతో నిండిపోతున్నాయి. రోగులను తీసుకువచ్చే అంబులెన్స్‌లు కూడా ఆసుపత్రుల వద్ద సులభంగా వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అత్యవసర సమయాల్లో కొన్ని నిమిషాల ఆలస్యం కూడా ప్రాణాపాయం కలిగించే అవకాశం ఉందని వైద్య సేవలు పొందుతున్న కుటుంబ సభ్యులు చెబుతున్నారు.పట్టణ నడిబొడ్డున ఉన్న డాక్టర్ స్ట్రీట్,సవరన్ స్ట్రీట్,క్రిస్టియన్ కాలనీ,కోర్టు రోడ్డు నుంచి మంచిర్యాల చౌరస్తా, ప్రభుత్వ ఆసుపత్రి చుట్టూ ఉన్న రోడ్ల వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య మరీ తీవ్రంగా ఉంటుంది.ఈ రోడ్ల పై మనుషులు నడవటానికి కూడా వీలు లేని పరిస్థితి.ఇక వాహనాలు వెళ్లాలంటే నరకం చూడాల్సిందే, **-డాక్టర్ స్ట్రీట్ లో పార్కింగ్ పెద్ద సమస్య:**కరీంనగర్ డాక్టర్ స్ట్రీట్ లో వాహనాల పార్కింగ్ పెద్ద సమస్యగా మారింది,వాహనాలతో ఆసుపత్రికి వస్తే పార్కింగ్ ఎక్కడ చేయాలో అర్థం కాక వాహ నదారులు తలలు పట్టుకుంటున్నారు.నగరంలో ఉన్న ఆసుపత్రుల్లో కొన్నింటికి తప్ప మిగతా వాటికి ఎక్కడా కూడా పార్కింగ్ ప్రదేశాలు లేవు. సెల్లార్ లో ఆసుపత్రి,మెడికల్ షాపులు,ల్యాబ్స్ వంటివి నిర్వహిస్తూ పార్కింగ్ ప్రదేశాలు లేకుండా చేస్తున్నారు,దీంతో పేషంట్లు,వారి బంధువులు రోడ్లపైనే వాహనాలు నిలిపివేయడంతో మిగతా వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైన పోలీసులు,మున్సిపల్ అధికారులు స్పందించి సెల్లార్ పార్కింగ్,పార్కింగ్ స్థలాలు లేని భవనాల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.**షాపింగ్ కాంప్లెక్స్‌ల వద్ద అదే పరిస్థితి:**షాపింగ్ కాంప్లెక్స్‌ల వద్ద పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతోంది.వినియోగదారులు తమ వాహనాలను ఎక్కడ పడితే అక్కడ నిలిపివేయడం వల్ల పాదచారులు రోడ్డుమీద నడవాల్సి వస్తోంది.దీనివల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతోంది,సాయంత్రం సమయాల్లో,వారాంతాల్లో రద్దీ మరింత పెరిగి ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయే పరిస్థితులు తరచూ కనిపిస్తున్నాయి.నగర అభివృద్ధి నిబంధనల ప్రకారం వాణిజ్య భవనాలు,ఆసుపత్రులు తప్పనిసరిగా సెల్లార్ లేదా ప్రత్యేక పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ,అనేక చోట్ల ఈ నిబంధనలు అమలు కాకపోవడం పై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.కొంతమంది భవన యాజమాన్యాలు పార్కింగ్ స్థలాలను గోదాములు లేదా అదనపు షాపులుగా మార్చుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ సమస్యను పరిష్కరించేందుకు ట్రాఫిక్ పోలీసులు,మున్సిపల్ అధికారులు,టౌన్ ప్లానింగ్ విభాగం సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న భవనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.సెల్లార్ పార్కింగ్‌ను తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం, రోడ్లపై అక్రమంగా నిలిపే వాహనాలపై జరిమానాలు విధించడం,అవసరమైన చోట్ల 'నో పార్కింగ్' బోర్డులు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకుంటే ట్రాఫిక్ సమస్య కొంతవరకు తగ్గుతుందని ప్రజలు భావిస్తున్నారు.అదేవిధంగా నగరంలోని ముఖ్య కూడళ్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు అదనపు సిబ్బంది నియామకం, సీసీ కెమెరాల పర్యవేక్షణ,పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాల గుర్తింపు వంటి చర్యలు చేపట్టాలని ప్రజలు సూచిస్తున్నారు.వేగంగా అభివృద్ధి చెందుతున్న కరీంనగర్ నగరానికి తగిన విధంగా ట్రాఫిక్ పార్కింగ్ వ్యవస్థను క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఉందని సామాన్య ప్రజలు,వ్యాపార వర్గాలు అభిప్రాయపడుతున్నారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకుంటే నగరంలో ట్రాఫిక్ రద్దీతగ్గి,రోగులు,పాదచారులు,వాహనదారులకుసౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని ప్రజలు కోరుతున్నారు,



## రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల సత్తా



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 09 ( ప్రజా జ్యోతి ):** సుల్తానాబాద్‌లోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో అద్భుత ప్రతిభను కనబరిచి ఘన విజయం సాధించారు.ఆదివారం హైదరాబాద్‌లో విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు వివిధ విభాగాల్లో బహుమతులు గెలుచుకుని పాఠశాలకు గౌరవాన్ని తీసుకువచ్చారు.ఈ పోటీల్లోఎం.కృతిక (3వ తరగతి) జూనియర్ విజువలైజేషన్ కేటగిరీలో ఛాంపియన్ అవార్డుతో మొదటి స్థానం,ఎం. రితన్య (6వ తరగతి) సీనియర్ అబాకస్ జీనియస్ అవార్డులో మూడవ స్థానం,హన్విక (5వ తరగతి) సీనియర్ అబాకస్ రైజింగ్ స్టార్ విభాగంలో నాలుగో స్థానం,మాన్విత (1వ తరగతి) స్టార్ జూనియర్ అబాకస్ జీనియస్ అవార్డులో మూడవ స్థానం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థుల ఈ ఘనత పాఠశాల స్థాయిని మరింత పెంచిందని పాఠశాల హర్షం వ్యక్తం చేశారు.నిరంతర శిక్షణ, క్రమశిక్షణ, తల్లిదండ్రుల సహకారంతోనే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు.ఈ సందర్భంగా విజేతలను ప ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## రాచర్ల బొప్పాపూర్ ప్రభుత్వ పాఠశాల విజ్ఞాన ,విహారయాత్ర

**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుపీఎం శ్రీ పాఠశాల అయినందున ప్రభుత్వం ఎక్స్పోజర్ విజిట్ ను సోమవారం రోజున వర్గల్ సరస్వతి దేవాలయం నుంచి హైదరాబాదులోని సెక్రటేరియట్ అంబేద్కర్ భవనం ఎన్టీఆర్ గార్డెన్ స్వర్ణగిరి బిర్లా ప్లానిటోరియం సందర్శించారు. దీని ద్వారా వినూతలమైన విజ్ఞాన పరిశోజాత్మక ఆలోచనలను రేకెత్తించవచ్చునని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మధుమాలతి అన్నారు. దాదాపు 400 మంది విద్యార్థులు విద్యార్థులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు సందర్శించారు.





## ప్రభుత్వడిగ్రీ కళాశాలలో "పెట్టుబడులపై అవగాహన కార్యక్రమం



**గంభీరావుపేట ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం రోజున కామర్స్ డిపార్ట్మెంట్ విభాగ అధ్యాపకులు మహేష్, జగన్నాథం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి అధ్యక్షతన ముఖ్య వక్తలుగా లక్కం గణేష్ మాట్లాడుతూ, డబ్బులు సంపాదించడం ఎలా మరియు వాటిని ఏవిదంగా పొదుపు చేస్తే లాభాలు అర్జించవచ్చు అనే విషయాల గురించి వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 28 వార్డులో సోతుకు ప్రవీణ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,ఫిబ్రవరి 9:**28.వ వార్డులో సిపిఐ అభ్యర్థి సోత్కు ప్రవీణ్ నీ గెలిపించాలని వార్డు సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూసోత్కు ప్రవీణ్ కుమార్ కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. నిరంతరం ప్రజా సమస్యల పైన అలుపెరుగని పోరాటాల నిర్వహిస్తున్న నన్ను గెలిపించాలని విజ్ఞప్తి వేశారు. వార్డులో ఉన్న సమస్యలు పరిష్కరిస్తానని, కోతుల సమస్యలను పరిష్కరిస్తానని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచి నీటిని సరఫరా చేస్తామని, కాకతీయ గ్రౌండ్ లో మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చరూ.